విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 06, జనవరి 2023

అప్రజాస్వామికమైన జీవో నంబర్ 1 రద్దు చేయాలి

విశాలాంధ్ర-డోన్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవో నెంబర్ ఒకటిని వెంటనే రద్దు

చేయాలని సీపీఐ ఆధ్వర్యంలో పట్టణంలోని అమ్మ హెూటల్ సర్కిల్లో రాష్ట్ర ప్రభుత్వ కర పత్రాలు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కౌన్సిలర్ పి సుంకయ్య, సీపీఐ మండల కార్యదర్శి ఎస్.పులిశేఖర్‌లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తుందని, అర్ధరాత్రి జీవోలు తెచ్చి అప్రజస్వామికంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. ప్రతిపక్షాలు ఎవరు కూడా ఎక్కడ కూడా సభలు సమావేశాలు ర్యాలీలు జరుపుకుండా చీకటి జీవో ద్వారా అణిచివేయాలని చూస్తుందని, ఇలాంటి జీవోలు ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి అవకాశం ఉందని కానీ రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి జీవోలు తీసుకువచ్చి జగన్ ప్రభుత్వం పిచ్చి తుగ్లక్ పాలన తలపిస్తుందని ఆరోపించారు. దేశ స్వతంత్రం కోసం కూడా బ్రిటిష్ వాళ్ళు ఇలాంటి జీవోలు పెట్టలేదని ఇప్పటికైనా జీవోను ఉపశమరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు సుగుణమ్మ, ఏఐటీయూసీ అధ్యక్ష ,కార్యదర్శులు పుల్లయ్య, అబ్బాస్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సూర్య ప్రతాప్, చేతివృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి రామ్మోహన్ ,సీపీఐ కొండపేట శాఖ కార్యదర్శి కే చంద్రశేఖర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర -ఆత్మకూరు టౌన్ : రాష్ట్రంలో రోడ్‌షోలు, ర్యాలీలు నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జి.వో.ను తక్షణమే ఉపసంహరించుకోవాలని సీపీఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గౌడ్ సెంటర్‌లో నిరసన కార్యక్రమాన్ని చేపట్టి జీవో ప్రతులను గురువారం తగలబెట్టారు .ఈ కార్యక్రమానికి సీపీఐ ఆత్మకూరు కార్యదర్శి కె.శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ప్రజాతంత్రవాదులు, అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, పౌరహక్కుల

సంఘాలు, న్యాయకోవిదులు దీన్ని వ్యతిరేకిస్తూ ముందుకు రావాలని విజ్ఞప్తి చేసారు ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ ,సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రాధాకృష్ణ, రఘురామమూర్తి ,ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు రమేష్ బాబు, డిహెచ్‌పీఎస్ జిల్లా నాయకులు కె.ప్రభాకర్ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు ఆత్మకూరు సీపీఐ నాయకులు ప్రతాప్, ప్రసాద్ వెంకటశివుడు ,మహిళా సమైక్య నాయకురాలు ముర్తుజాబి,స్వాతి మాణిక్యమ్మ రాణమ్మ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - ప్యాపిలి : రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన చీకటి జీవో నెంబర్ 1 తక్షణమే రద్దు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి వెంకటేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సూర్య ప్రతాప్ ఆధ్వర్యంలో గురువారం బస్టాండ్ సమీపంలో ధర్నాలు రాస్తారోకోలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులను కాలరాసే విధంగా, ప్రశ్నించే గొంతుకలను అణచివేసేందుకు, ఏపీలో ర్యాలీలు, రోడ్డు షోలు, సభలు, సమావేశాలు జరపకూడదంటూ రాష్ట్ర ప్రభుత్వం అర్ధరాత్రి చీకటి జీవోను విడుదల చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. జగన్ అధికారం చేపట్టాక ప్రతిపక్షాలు, ప్రజాసంఘాల పై నిర్బంధ కాండ ను ప్రయోగిస్తూ, నియంతలా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, కాపాడుకునేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచే విధంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. కలచట్ల సీపీఐ నాయకులు, ఆంజనేయులు, రామచంద్రుడు, రోళ్ళపాడు బలరాము డు, సుంకన్న,పెద్ద శీను, రాము, రిక్షావర్కర్స్ రాముడు, నాయకులు మనోజ్,మధు, విజయ్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి టీచర్ పుష్పలత అక్రమ బదిలీని ఆపాలి

విశాలాంధ్ర-డోన్ : ప్యాపిలి మండలం హెచ్ఆర్ పల్లి గ్రామ అంగన్వాడి టీచర్ పుష్పలత అక్రమ బదిలీని ఆపాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి. సుంకయ్య, డోన్ నియోజకవర్గం అధ్యక్ష, కార్యదర్శులు పుల్లయ్య ,అబ్బాస్ డిమాండ్ చేశారు.స్థానిక నక్కి రామన్న భవన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ హెచ్ఆర్ పల్లి గ్రామ అంగన్వాడి టీచర్ పుష్పలతకు భర్త వేధింపులు,అతని నుండి ప్రాణహాని ఉన్న కారణంగా ఐసీడీఎస్ పీడీకి, కలెక్టర్ కి మొరపెట్టుకొని సీతమ్మ తండా నుంచి హెచ్ఆర్ పల్లెకు బదిలీ చేపించుకోవడం జరిగిందని అన్నారు.

హెచ్ఆర్ పల్లెకు బదిలీ అయిన నాలుగు నెలల తర్వాత ప్యాపిలి మండలం గుడిపాడు మరియు బూర్గుల గ్రామాలకు చెందిన అధికార పార్టీ నాయకులు పుష్పలత మీద కక్షగట్టి భర్తకు అనుకూలంగా ఉండి, ఉద్దేశపూర్వకంగా పుష్పలతను బెదిరిస్తూ హెచ్ఆర్ పల్లి నుంచి సీతమ్మ తండాకు తిరిగి బదిలీ చేయాలని డోన్ ఐసీడీఎస్ సిడిపిఓ కు లెటర్ పెట్టుకుని బదిలీ చేయించుకోకపోతే ఉద్యోగం పోతుందని బెదిరించారని ఆరోపించారు. బూర్గుల గుడిపాడు గ్రామాలకు చెందిన అధికార పార్టీ నాయకుల ఒత్తిడి మేరకు డోన్ సిడిపిఓ పుష్పలతను బెదిరించి బదిలీకి అంగీకార లెటర్ ఇవ్వాలని లేకపోతే నీ ఉద్యోగం పోతుందని అనడం అన్యాయమన్నారు .ఒకపక్క అధికార పార్టీ నాయకులు, అధికారులు మానసికంగా వేధింపులకు గురి చేయడం సమంజసం కాదని అంగన్వాడి టీచర్ పుష్పలతకు జరుగుతున్న అన్యాయం అధికారులు స్పందించి ఈ అక్రమ బదిలీని ఆపి హెచ్ఆర్ పల్లెలోనే విధులు కొనసాగించేలా ఆదేశాలు ఇవ్వాలని వారు కోరారు. లేనియెడల అధికార పార్టీ నాయకుల ఆగడాలకు మరియు అధికారుల నిర్లక్ష్య ధోరణికి వ్యతిరేకంగా ఆందోళనలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సురేంద్ర ,రామ్మోహన్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర - పగిడ్యాల : అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

అందించడమే ప్రభుత్వ ధ్యేయమని నందికొట్కూరు శాసనసభ సభ్యుడు తోగూర్ ఆర్థర్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రమైన పగిడ్యాల లోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో వైయస్సార్ పెన్షన్ కానుక వారోత్సవ కార్యక్రమంలో భాగంగా కొత్తగా మంజూరైన పెన్షన్లను లబ్ధిదారులందరికీ ఎంపీపీ మల్లేశ్వరి, జడ్పీటీసీ పుల్యాల దివ్య, గ్రామ సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న, ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కులమతాలు పార్టీలకు అతీతంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించే ందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శేషన్న, జి సభ్యురాలు పుల్యాల దివ్య, ఎంపీపీ శ్రీమతి మల్లేశ్వరి, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ డైరెక్టర్ గంగిరెడ్డి రమాదేవి, నెహ్రూ నగర్ సర్పంచ్ శ్రీమతి రాజేశ్వరి, సంకిరేని పల్లి గ్రామ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, ఎంపీటీసీ గోపాల్, మండల వైసీపీ నాయకులు పుల్యాల నాగిరెడ్డి, ఉదయ్ కిరణ్ రెడ్డి, తహసిల్దార్ భారతి, మండల అభివృద్ధి అధికారి వెంకటరమణ, ఈవో ఆర్‌డి పుల్లయ్య, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, పెన్షన్ దారులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలోకి భారీగా గంగ నీళ్ళు

విశాలాంధ్ర - వెలుగోడు : జగనన్న కాలనీ లోకి హఠాత్తుగా తెలుగు గంగ నీళు

రావడంతో ఇళ్ళ నిర్మా ణం చేపడుతున్న ప్రజలు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు. ఈ నీళ్లతో రహదా రులు పూర్తిగా మునిగి పోయాయి. దీంతో రవాణా సౌకర్యం నిలిచిపోయింది. ఇళ్ల నిర్మాణం అపుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. జగనన్న కాలనీకి పై బాగం లో తెలుగు గంగ వన్ ఆర్ తూము కాల్వ ఉంది. ఈ కాల్వ నుంచి రైతులు పొలాలకు నీళ్లు పెట్టుకుంటున్నారు. పొలానికి నీళ్ళు పారిన తర్వాత , రైతులు నీళ్లు రాకుండా నిలుపుదల చేయాల్సి ఉంది.కానీ రైతులు నిర్లక్ష్యంగా ఉండటంతో, పొలాల నుంచి నీళ్లు జగనన్న కాలనీ లోకి వచ్చి , కాలనీ ని ముంచి వేసింది. ఈ నీళ్లు కాలనిలోకి రావడంతో నిర్మాణాలు ఎలా చేపట్టాలని ప్రజలు వాపోతున్నారు. అధికారులు ఇళ్ళ నిర్మాణం తొందరగా పూర్తి చేయాలని తొందర పెడుతుంటే, తెలుగు గంగ నీళ్ళతో ఎలా పూర్తి చేయాలని ప్రశ్నిస్తున్నారు.ఈ విషయం పై హౌసింగ్ ఏఇ శ్రీనివాసులును వివరణ అడగగా పై అధికారులైన ఇఇ, డిఇ,ల దృష్టికి తీసుకెళ్లామని, పంచాయతీ రాజ్ ఏఇలకు సమస్యను వివరించినట్లు చెప్పారు.సమస్యను పరిష్కరిస్తామని అన్నారు.

సంక్షేమాన్ని ఆకాంక్షించే టిడిపిని ఆదరించండి

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : అన్ని వర్గాల ప్రజల సంక్షేమ అభివృద్ధిని ఆకాంక్షించే టిడిపిని ఆదరించాలని టీడీపీ నాయకులు, క్లస్టర్ యూనిట్ ఇన్చార్జి నంద్యాల రామేశ్వర రెడ్డి కోరారు. గురువారం మండలంలోని ఉమ్మాయిపల్లి, ఉమ్మాయిపల్లి తండా గ్రామాలలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన టిడిపి నాయకులు కార్యకర్తలు కలిసి పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు చెప్పే సమస్యలు పై వారి సెల్ ఫోన్ నెంబర్ ద్వారా తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి మిస్డ్ కాల్ ఇచ్చి సమస్యలను తెలిపారు. వైకాపా పాలనలో ప్రజలు ,రైతులు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను అధిష్టానం దృష్టికి తీసుకువెళ్తామనిఅయన తెలిపారు. ఇటీవల ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ ఒకటిని రద్దు చేయాలని కోరుతూ జీవో ప్రతులను దగ్ధం చేశారు. జగన్ పరిపాలన వద్దు చంద్రన్న రావాలంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు గోపాల్ రెడ్డి,ఆదిరెడ్డి, గురు శేఖర్ రెడ్డి, రవిశంకర్ రెడ్డి, నాగిరెడ్డి, రామ్ నాయక్, చిన్నోడు, సంజీవరెడ్డి ,యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో బీటెక్ విద్యార్థి మృతి

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని కనకాద్రి పల్లి గ్రామానికి చెందిన బీటెక్ విద్యార్థి పి శివసింహారెడ్డి(20) తమిళనాడు రాజదాని చెన్నై లో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదం నందు మృతి చెందాడు. వివరాల మేరకు గ్రామానికి చెందిన చంద్రశేఖర్ రెడ్డి ,అమరావతి దంపతుల కుమారుడైన శివ సింహారెడ్డి చెన్నైలోని ఓ ప్రైవేట్ ఇంజనీర్ కళాశాల నందు బీటెక్ సెకండియర్ చదువుతున్నాడు. పని నిమిత్తం కళాశాల నుండి బయటకు వచ్చిన శివ తిరిగి కళాశాలకు మోటార్ సైకిల్ పై వెళ్తుండగా రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాద ఘటనలో తీవ్రంగా గాయపడ్డ శివ అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న తల్లిదండ్రులు, బంధువులు చెన్నైకి తరలి వెళ్లారు.

రైలు కిందపడి యువకుడు ఆత్మహత్య

విశాలాంధ్ర - పాణ్యం : మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ సమీపంలో అనారోగ్య సమస్యలతో జీవితంపై విరక్తి చెంది లక్ష్మీనారాయణ (27) సంవత్సరాలు అనే యువకుడు రైలు కిందపడి ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని రైల్వే ఎస్సై జలీల్ అహ్మద్ తెలిపారు. మృతుడు బండి ఆత్మకూరు మండలం ఈర్నపాడు గ్రామానికి చెందిన రామకృష్ణ కుమారుడు లక్ష్మీనారాయణ గత కొంత కాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. మృత దేహాన్ని పంచనామా నిమిత్తం ప్రభుత్వఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

వైసీపీ ప్రభుత్వంలో సభలు సమావేశాలు నిషేధమట ఇదేమి ఖర్మ రాష్ట్రానికి

విశాలాంధ్ర - నంద్యాల : చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా వైసీపీ ప్రభుత్వం వ్యవస్థలను మంటగలిపి ప్రజాస్వామ్యం ఖూనీ చేస్తోందని మాజీ మంత్రి ఫరూఖ్, మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నియోజక ఇంఛార్జి భూమా బ్రహ్మానందరెడ్డి, ఫిరోజ్ మండి పడ్డారు. గురువారం ఇదేమి ఖర్మ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 26వ వార్డులో మాజీ ఎమ్మెల్యే భూమా అద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఫరూఖ్, భూమాలు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వ్యవస్థలన్ని నిర్వీర్యమయ్యాయన్నారు. విధ్వంసం. దోపిడీ మినహా మూడున్నరేళ్ళుగా వైసీపీ ప్రభుత్వం అభివృద్ధి మరచిపోయిందన్నారు. జగన్ ఒంటెద్దు పోకడ పోకుండా ప్రజాస్వామ్యయుతంగా నడుచుకోవాలని వారు హితవు పలికారు. 2024 ఎన్నికల్లో టీడీపీ అధిక మెజారిటీతో అధికారంలోకి రావడం ఖాయమని ప్రజలు, టీడీపీ నేతలు, కార్యకర్తలు కష్టపడి పని చేయాలని ఫరూఖ్, భూమా, ఫిరొజ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం 26వ వార్డు ఇం చార్జీ వెంకట సుబ్బయ్య, కౌన్సిలర్ దూదేకుల జైనబి, మాబువలి తెలుగుదేశం కార్యకర్తలు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర -నందికొట్కూరు : అర్హత గల ప్రతి ఒక్కరికి వైయస్సార్ పింఛను కానుక ఇవ్వడం జరుగుతుందని నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ఆర్థర్ అన్నారు. గురువారం నందికొట్కూరు పట్టణంలోని స్థానిక జై కిసాన్ పార్క్ నందు వైయస్సార్ పెన్షన్ కానుక వారోత్సవాల్లో భాగంగా కొత్తగా మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే ఆర్థర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రూ 2500 నుంచి రూ 250 పెంచి మొత్తం రూ 2750 లబ్ధిదారులకు పెన్షన్ కానుక ఇవ్వడం జరుగుతుందన్నారు. నందికొట్కూరు పట్టణాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు అందరం కలిసికట్టుగా ముందుకు వెళ్లాలన్నారు. అవసర మైతే వైసీపీ నందికొట్కూరు ఇన్చార్జి బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు నాతో పాటు అందరం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ను కలిసి నందికొట్కూరు అభివృద్ధి కోసం సహకరించాలని కలిసికట్టుగా కృషి చేస్తామన్నారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ సుకుర్మియా, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు మొల్ల రబ్బాని, ప్రశాంతి, కమిషనర్ కిషోర్, ఇన్చార్జి తాసిల్దార్ పుల్లయ్య, కౌన్సిలర్లు మొల్ల జాకీర్ హుస్సేన్, ధర్మారెడ్డి, లాలూ ప్రసాద్, చిన్న రాజు, అబ్దుల్ రావుఫ్, వైసీపీ నాయకులు దేశెట్టి శ్రీనివాసులు, ఉస్మాన్ బేగ్, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

కనుమరుగవుతున్న కళాకారులను ఆదుకోవాలి

విశాలాంధ్ర - నంద్యాల రూరల్ : కనుమరుగవుతున్న మాలాంటి వేషధారణ కళాకారులను ప్రభుత్వం ప్రోత్సహించి ఆదుకోవాలని వీధి నాటకాల నంద్యాల పట్టణ అధ్యక్షులు శ్రీనివాసులు అన్నారు.గురువారం నాడు ఎమ్మార్వో కార్యాలయం నందు అలాగే ప్రభుత్వ కార్యాలయాల దగ్గర వివిధ వేషాల ద్వారా నాటకాలు ప్రదర్శించారు. వీధి నాటక కళాకారులైన శ్రీనివాసులు, శేఖర్ లు మాట్లాడుతూ స్వాతంత్రం సిద్ధించి 75 సంవత్సరాలు దాటిన వీధి నాటక కళాకా రులు, కోలన్న కళాకారులు, గ్రామాల్లో డ్రామాలు వేసే కళాకారులకు ఎటువంటి జీవన ఉపాధి లేకపోవడం వల్ల వీధిలో తిరుగుతూ నాటకాల ప్రదర్శిస్తూ కుటుంబాలను పోషించుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామని వారు పేర్కొన్నారు. సినిమాలు, టీవీలు లేనప్పుడు మాలాంటి కళాకారులకు ఉపాధి దొరికేదని కానీ ప్రస్తుతము సమాజంలో సినిమాలు, టీవీలు ఇంటింటికి రావడంతో మా బ్రతుకులు బజారున పడ్డాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం దసరా మరియు సంక్రాంతి ఉగాది పండుగ దినాలలో మాత్రమే వేషధారణల తో ఇల్లు ఇల్లు తిరుగుతూ అభిమానంతో ప్రజలు ఇచ్చే కానుకలు స్వీకరించి కుటుంబాలు పోషించుకుంటు న్నామని వారు తెలిపారు. అందువల్ల ప్రభుత్వం వారు గుర్తించి ప్రాచీన కలలు మరుగున పడకుండా వేషధారణ కళాకారులతోపాటు అన్ని రంగాలకు చెందిన కళాకారులను ప్రోత్సహించి వారిని ఆదరించి అభివృద్ధికి పాటుపడాలని వారు ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

వైసీపీలో మరోసారి భగ్గుమన్న వర్గ విబేధాలు..!

- నందికొట్కూర్ ఎమ్మెల్యే అనుచరులపై దాడి
- దాడికి ఎస్సై కారణమంటూ బాధితుల ఆరోపణ
- పెన్షన్ పంపిణీలో వైసీపీ నాయకుల మధ్య మాటల దాడి
- దాడిలో కారు అద్దాలు ధ్వంసం
- బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే ఆర్థర్
- కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలింపు

విశాలాంధ్ర - కర్నూల్ బ్యూరో : నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం వైసీపీలో మరోసారి వర్గ విబేధాలు భగ్గుమన్నాయి. నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్, శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థ రెడ్డి వర్గీయులు బాహాబాహికి దిగి దాడులుచేసుకున్న సంఘటన నియోజకవర్గంలో సంచలనం రేకెత్తిస్తుంది. సాక్షాత్తు నియోజవర్గ ఎమ్మెల్యే ఆర్థర్ ఎదుట ఇరు వర్గాల నాయకులు మాటల దాడికి దిగారు .బాహాబాహికి వైసీపీ నాయకులు దిగడంతో పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి వచ్చిన ప్రజలు విస్తుపోయారు. పింఛన్ పంపిణీ వారోత్సవాలలో భాగంగా మండల కేంద్రం పగిడ్యాల లో నిర్వహించిన కార్యక్రమానికి గురువారం ఎమ్మెల్యే ఆర్థర్ హాజరయ్యారు. సమావేశం వేదికపైకి ఎంపీడీఓ వెంకట రమణ ప్రజా ప్రతినిధులను మరియు నాయకులను ఆహ్వానం పలికారు. ఈ సమయంలో వైసీపీ నాయకులు మాజీ జడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డిని వేదికపైకి ఎంపీడీఓ ఆహ్వానిస్తుండగా ఎమ్మెల్యే వర్గీయులు జయ రామిరెడ్డి అడ్డుచెప్పారు. ప్రోటోకాల్ పాటించాలని అధికారులపై ఆగ్రహం చెందారు. సిద్దార్థ వర్గీయులు మాజీ జడ్పీటీసీ పుల్యాల నాగిరెడ్డి ఎమ్మెల్యే ఆర్థర్ వర్గీయులు జయ రామిరెడ్డి మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. ఒకరిపై ఒకరు వ్యక్తిగత దూషణలకు దిగారు. ఎమ్మెల్యే జోక్యం చేసుకొని ఇరువురికి సర్ది చెప్పినట్లు సమాచారం.పింఛన్లు పంపిణీ కార్యక్రమం ముగిసిన తర్వాత ముచ్చుమర్రి పోలీసు స్టేషన్ కు రావాలని ఎస్సై నాగార్జున జయ రామిరెడ్డి ని పిలిపించారు. స్టేషన్ లో ఎస్సై తో మాట్లాడి తిరిగి నందికొట్కూరు వస్తుండగా కొత్త ముచ్చుమర్రి గ్రామ శివారులో సిద్దార్థ వర్గీయులు దారి కాసి కారును అడ్డగించి దాడికి పాల్పడినట్లు బాధితులు జయరామిరెడ్డి, ఉదయ్ కిరణ్ రెడ్డి తెలిపారు. ఈ దాడిలో ఎమ్మెల్యే అనుచరుడు ఉదయ్ కిరణ్ రెడ్డి కారు అద్దాలు ధ్వంసం అయ్యాయి. సంఘటన గురించి తెలుసుకున్న ముచ్చుమర్రి పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని దాడిలో తీవ్రంగా గాయపడిన జయరామిరెడ్డిని 108 వాహనంలో హుటాహుటిన నందికొట్కూరు ప్రభుత్వ అస్పత్రికి తరలించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిర్వహించిన అనంతరం మెరుగైన చికిత్స కోసం కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మండల కేంద్రమైన మిడుతూరులో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేకు దాడి జరిగిన సంఘటన తెలియడంతో హుటాహుటిన ఎమ్మెల్యే ఆర్థర్ నందికొట్కూరు ప్రభుత్వ వైద్యశాలకు చేరుకొని బాధితులను పరామర్శించారు. సంఘటన గల కారణాలను అడిగి తెలుసుకున్నారు

వంతెన నిర్మాణం పనులను పరిశీలించిన ఎంపీ

విశాలాంధ్ర- ఉయ్యాలవాడ : మండలంలోని ఆర్. పాం పల్లె గ్రామ సమీపంలో కుందరు వాగుపై ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద రూ. 5 కోట్ల తో చేపట్టిన నూతన వంతెన నిర్మాణం పనులను నంద్యాల ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి గురువారం పరిశీలించారు. నిర్మాణం పనుల్లో భాగంగా వంతెన డెక్ స్లాబ్ పనులు చురుగ్గా సాగుతున్నాయి. నిర్మాణం పనులు నాణ్యతా పరిమాణాలు పాటించాలని డిఈ వెంకటసుబ్బయ్యకు ఎంపీ సూచించారు. డిఈ మాట్లాడుతూ నిర్మాణం పనులు ఈ ఏడాది మే నెల చివరి నాటికి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పనులను నిత్యం జేఈ జయన్న, ఇంజనీరింగ్ అసిస్టెంట్ భూపాల్ రెడ్డి ఇక్కడే ఉండి పర్యవేక్షిస్తున్నారని డిఈ వివరించారు.

నూతన పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని చిన్నవంగలి, పెద్దవంగలి, చింతలచెరువు గ్రామాల్లో నూతనంగా మంజూరైన పింఛన్లను ఎంపీపీ రామిశెట్టి వీరభద్రుడు, జడ్పీటీసీ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో గురువారం పంపిణీ చేశారు. మండలంలోని చింతల చెరువులో 11, పెద్దవంగలిలోని చిన్నవంగలిలో 12నూతన కుంచన్లు మంజూరైనట్లు ఎంపీడీవో చంద్ర శేఖర్ వివరించారు.వైకాపా మైనార్టిసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ బాబులాల్,మండలకన్వీనర్ కుమార్రెడ్డి,మండల ఉపాధ్యక్షులు ముల్లా రఫి,సర్పంచిలు మౌలిబాషా, షరీఫ్, ఎంపీటీసీలు లక్ష్మిరెడ్డి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు వైఎస్ఆర్ భీమా వర్తింపు

విశాలాంధ్ర - వెలుగోడు : మండలంలోని మోత్కూరు గ్రామ నివాసి గుండెపోగు మల్లికార్జున (46) మృతి చెందాడు.వైఎస్ఆర్ భీమా ద్వారా తక్షణ సహాయం కింద 10000 రూపాయలను అతని భార్య నామినిపద్మావతికి ఎంపిడిఓ అమా నుల్లా గురువారం అందించడం జరిగింది. సహజ మరణం కావున బీమా లక్ష రూపాయలు వస్తాయని అన్నారు. మోత్కూరు పంచాయతీ సెక్రటరి నాగరాజు,మాధవరంసెక్రటరీప్రశాంత్,మోత్కూరువెల్ఫేర్అసిస్టెంట్‌జగదీష్,వాలింటిర్ పాల్గొన్నారు.

నూతన ఆపరేషన్ థియేటర్లు ప్రారంభం

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల జిల్లా సర్వజన ప్రభుత్వ హాస్పిటల్ నందు ఎంపీ పోచబ్రహ్మా నందరెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డిలు దాదాపు5 కోట్ల రూపాయలతో నూతనంగా ఏర్పాటు చేసిన ఆపరేషన్ థియేటర్లను గురువారం ప్రారంభించారు. నంద్యాల జిల్లా అయిన తర్వాత సిఎం జగన్ చొరవతో ప్రభుత్వ హాస్పిటల్ రూపురేఖలను మార్చి ప్రజలకు మంచి వైద్యాన్ని అందిస్తున్న ముఖ్యమంత్రికి వైద్యం కోసం వచ్చిన ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూజిల్లా సర్వజన ప్రభుత్వ హాస్పిటల్ నందు ఎంతో ప్రతిషాత్మకంగా ఆంధ్రప్రదేశ్ వైద్య విధానాన్ని పూర్తిగా మార్చివేస్తూ ప్రజలకు మరింత సౌకర్యవంతంగా వైద్య సౌకర్యాలు కల్పిస్తున్న సిఎం జగన్‌కు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర మార్కెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ పిపి మధుసూదన్‌రెడ్డి, మున్సిపల్ వైస్ పర్సన్ మాబునిసా,రాష్ట్ర దృశ్య కలల డైరెక్టర్ సునీత అమృతరాజ్, ఏపీఎస్పీడ సీఎల్ డైరెక్టర్ శశికళరెడ్డిహాస్పిటల్‌వైద్యఅధికారులు,వైఎస్ఆర్‌సిపికౌన్సిలర్లు, పాల్గొన్నారు.

పుట్టగొడుగుల్లో పుట్టుకు వస్తున్న కోచింగ్ సెంటర్లు

విశాలాంధ్ర - నంద్యాల : జిల్లా కేంద్రంలో అనుమతులు లేకుండా

నడుస్తున్న కోచింగ్ సెంటర్లను సీజ్ చేయకపోతే ప్రత్యక్ష ఉద్యమాలు నిర్వహిస్తామని ఎఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి నాగరాముడు హెచ్చరించారు. గురువారం నంద్యాల సీపీఐ కార్యాలయంలో జరిగిన ఎఐవైఎఫ్ ముఖ్య నాయకుల సమావేశంలో నాగరాముడు మాట్లాడుతూ నంద్యాల జిల్లా కేంద్రంలో పుట్టగొడుగుల్లా రోజుకో కోచింగ్ సెంటర్ పుట్టుకొస్తుందని, ఎటువంటి కోచింగ్ ఇవ్వకపోయినా ఏ గ్రౌండ్ కు తీసుకొని వెళ్లకపోయిన, ట్రైనింగ్ ఇవ్వకపోయినా, చిన్న రూమ్ తీసుకొని ఆఫీస్ అంటూ బోర్డు పెట్టి ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులను మోసం చేస్తూ, నిరుద్యోగుల నుండి వేలకు వేల రూపాయలు డబ్బులు వసూలు చేసుకుంటూ, ఉద్యోగాల కోసం ఎంతో ఆశతో కోచింగ్ కోసం వచ్చిన నిరుద్యోగులకు ఏమాత్రం న్యాయం చేయడం లేదని అటువంటి కోచింగ్ సెంటర్లు ప్రతి రోజు ఒకటి పుట్టుకొస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు ఎందుకు ఆ వైపున చర్యలు తీసుకోవడం లేదని, వాటి గురించి ఎందుకు ఆలోచన చేయడం లేదని అధికారులను ప్రశ్నించారు. నంద్యాలలో నిరుద్యోగులను మోసం చేస్తున్న కోచింగ్ సెంటర్ల పైన చర్యలు తీసుకోకపోతే ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతామని వారు హెచ్చరించారు. ఎఐవైఎఫ్ నంద్యాల పట్టణ కార్యదర్శి విష్ణు, ఉపాధ్యక్షుడు శశి,నాయకులు రవి, శంకర్, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

అన్నప్రసాద వితరణను పరిశీలించిన ఈఓ

విశాలాంధ్ర - శ్రీశైలం : ప్రముఖ శైవ క్షేత్రంగా విరజిల్లుతున్న శ్రీశైల మహా క్షేత్రంలో భక్తులకు దేవస్థానం తరపున అందించే అన్న ప్రసాద వితరణను గురువారం కార్య నిర్వాహణాధికారి ఎస్ లవన్న పరిశీలించారు. అన్న ప్రసాదానికి ఉపయోగించే కూరగాయలు ఎప్పటికప్పుడు ఫ్రెష్‌గా ఉండేలాగా చూసుకోవాలని తెలిపారు. భక్తులకు అందించే ప్రసాద వంటకాలను పరిశీలించి భక్తులందరికీ కూడా చివరి వరకు అన్ని వంటకాలు అందేలాగా చూసుకోవాలని ఎప్పటికప్పుడు భోజన శాల అంతా కూడా చూసి శుభ్రంగా ఉండాలని,అందరు కూడా డ్రెస్ కోడ్ పాటించాలని తెలిపారు. సాయంత్రం సమయంలో అందించే అల్పాహారంలో ఇడ్లీ ఉండేలాగా మరియు గతంలో ఉన్న చపాతి మిషన్‌ని మరమ్మతులు చేయించి వెంటనే వాడుకులోకి తీసుకురావాలని సూచించారు. భక్తులకు అన్న ప్రసాదం అరిటాకుల్లోనే అందించే లాగా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్య నిర్వహణ అధికారి,ఇంజనీరింగ్ అధికారులు అన్నపూర్ణ భవన్ నందు పనిచేయు అధికారులు పాల్గొన్నారు.

భూ పోరాటాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర -ఆత్మకూరు టౌన్ : జనవరి 7వ తేదీన పాములపాడు మండ

లం కొత్త బనకచర్ల, పాత బనకచర్ల, గుండాలనట్టు, గ్రామాల్లో ఇళ్ళు లేని ప్రజలకు సేర్వే నెంబర్ 465/ 1 భూమిలో ఇళ్ల పట్టాలు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు అన్నారు. గురువారం సీపీఐ కార్యాలయంలో తాలూకా కార్యదర్శి కే. శ్రీనివాసులు అధ్యక్షత న తాలూకా ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘము రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ జెల్లీ విల్సన్ భూ పోరాటంలో పాల్గొంటారని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, వ్యవసాయ కార్మిక జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు రఘు రామ్ మూర్తి, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు రమేష్ బాబు, జిల్లా నాయకులు ప్రభాకర్, ఆత్మకూరు తాలూకా సహాయ కార్యదర్శి అహమ్మద్ హుస్సేన్, పాములపాడు మండల కార్యదర్శి ప్రసాద్, సహాయ కార్యదర్శి ప్రతాప్, ఏఐటీయూసీ నాయకులు లల్లు,హుస్సేన్, షబ్బీర్ మహిళ సంఘం నాయకులు స్వాతి, ముర్తుజాబి, మణికమ్మ, రాణిమ్మ, పాల్గొన్నారు.

ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు జీతాలు చెల్లించాలి

విశాలాంధ్ర - బనగానపల్లి : 5వ తేదీ దాటినప్పటికీ ఇంతవరకు జీతాలు జమ కాలేదని ఉద్యోగ ఉపాధ్యాయ, పెన్షనర్లులకు జీతాలు వెంటనే చెల్లించాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.మాధవ స్వామి డిమాండ్ చేశారు. ఏపీటీఎఫ్ బనగానపల్లె డివిజన్ కార్యాలయంలో మండల అధ్యక్షులు జె.వెంకట కృష్ణుడు అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. జిల్లా సహాధ్యక్షులు ఎం.మధుసూదన్‌రావు జిల్లాఉపాధ్యక్షులు జి.లింగమయ్య డి. వెంకటకృష్ణ, ఎం.నాగరాజు, పి.సుబ్బరాయుడు, వి. సుబ్బరాయుడు, జె. రామకృష్ణ ఈ.సుంకన్న, ఉపాధ్యాయులు రమేష్, కుమార్ బాబు, సుధాకర్, పోలియ నాయక్, అబ్దుల్‌రెహమాన్, రఫీ, దస్తగిరి, తదితరులు పాల్గొన్నారు.

జీవో నెంబర్ 1రద్దు చేయాలి

విశాలాంధ్ర - పత్తికొండ : రాష్ట్ర ప్రభుత్వం తీసుకు తెచ్చిన జీవో నెంబర్ 1 తక్షణమే రద్దు చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బత్తిన వెంకటరాముడు, జిల్లా ఉపాధ్యక్షులు సాంబశివారెడ్డిలు డిమాండ్ చేశారు. గురువారం తెదేపా ఆధ్వర్యంలో స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి పట్టణ పురవీధుల గుండా ర్యాలీ చేపట్టి అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెదేపా అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు రోడ్ షోలకు అధిక సంఖ్యలో జనం వస్తున్నారని, జగన్ రెడ్డి ఓర్వలేక చీకటి జీవోలు తీసుకురావడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే, అక్రమంగా కేసులు బనాయించి అరెస్టులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా ఏపీలో రోడ్డు షోలు, సభలు, సమావేశాలకు అనుమతి లేదంటూ బ్రిటిష్ కాలం నాటి చట్టాన్ని, మళ్లీ తీసుకురావడం విడ్డూరంగా ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో జగన్ రెడ్డిని ప్రజలు ఇంటికి సాగనంపేందుకు సిద్ధంగా ఉన్నారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి రామానాయుడు, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తిన లోకనాథ్, మండల కన్వీనర్ సంజప్ప, మాజీ సర్పంచులు తిప్పన్న, ఈశ్వరప్ప, నాయకులు హెూటల్ శ్రీనివాసులు, బి.టి.గోవిందు, సింగం శ్రీనివాసులు, గుడిసె నరసింహులు, శ్రీనివాసులు గౌడ్, దాదావలి, మీరా హుస్సేన్, ముని నాయుడు, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోకపోతే రాయలసీమ బంద్

నకిలీ విత్తన కంపెనీలపై చర్యలు తీసుకోవాలి
మహాధర్నాలో అఖిల పక్ష రైతు సంఘాల నాయకులు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : నకిలీ పత్తి విత్తనాలు, అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోకపోతే రాయలసీమ బంద్‌కు చేపట్టేందుకు రైతులంతా సిద్ధం కావాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు వి.మధు, ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి. రామచంద్రయ్య, తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. బాధిత రైతులను ఆదుకోవాలని కర్నూలు, నంద్యాల, అనంతపురం జిల్లాల బాధిత రైతులతో కలిసి అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో గురువారం కర్నూలు ధర్నా చౌక్‌లో మహా ధర్నా నిర్వహించారు. ఏపి రైతు సంఘం కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ, తెలుగు రైతు కర్నూలు పార్లమెంట్ అధ్యక్షులు ఆదిశేషా రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ధర్నాలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు వి.మధు, వి రామచంద్రయ్యలు మాట్లాడుతూ పత్తి కాస్త ధర ఎక్కువ ఉందని రైతులు పత్తిని సాగు చేశారని, దాన్ని అదునుగా తీసుకున్న నకిలీ విత్తన కంపెనీలు కోట్లు దండుకున్నాయని ఆరోపించారు. గతేడాది కల్తీ విత్తనాల వల్లే నష్టం జరిగిందని శాస్త్రవేత్తలు చెప్పినా రైతులను ఆదుకునేందుకు చర్యలు చేపట్టలేదన్నారు. ఈ ఏడాది మరింత ఎక్కువగా కల్తీ విత్తనాలను అమ్ముకున్నారని, ఎకరాకు రూ.60వేలు ఇస్తే తప్ప మరో సారి సాగు చేయలేని పరిస్థితి నెలకొందని తెలిపారు. కల్తీ కంపెనీలపై పోరాడకపోతే వాటికి అడ్డూ అదుపూ లేకుండా పోతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వమే రైతులకు విత్తనాలను సరఫరా చేయాలని, నష్టపోయిన రైతులకు రూ.60 వేల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రైతులు మోసపోవడంతో రాష్ట్ర ప్రభుత్వమే మొదటి ముద్దాయి అన్నారు.ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి, టిడిపి కర్నూలు జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కోడుమూరు ఇంఛార్జి ఆకెపోగు ప్రభాకర్, కాంగ్రెస్ అధికార ప్రతినిధి కరుణాకర్ బాబు, జనసేన నాయకులు అర్షద్, బార్ అసోసియేషన్ మాజీ కార్యదర్శి చంద్రుడు, బిఎస్పి నాయకులు మురళీ కృష్ణ మద్దతు తెలిపారు. పట్టణ పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు ఇ.పుల్లారెడ్డి, రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గురుశేఖర్, తెలుగు రైతు రాష్ట్ర నాయకులు జీవానంద రెడ్డి, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎ.రాజశేఖర్, రైతు కూలీ సంఘం నాయకులు సుంకన్న, కౌలు రైతు సంఘం నాయకులు సోమన్న, సిపిఎం కర్నూలు జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయి, ప్రజా సంఘాల నాయకులు పిఎస్.రాధాకృష్ణ, ఆనంద్ బాబు, నగేష్, అబ్దుల్లా, అరుణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో క్యాలెండర్స్ విడుదల

విశాలాంధ్ర - మంత్రాలయం : గ్లోబల్ స్కూల్ కరస్పాండెంట్ గంగాధర్ రెడ్డి ఏఐఎస్ఎఫ్ క్యాలెండర్‌ను గురువారం విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉద్దేశించి ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు థామస్ మాట్లాడుతూ విద్య రంగ సమస్యలతో పాటు సమాజంలో జరుగుతున్నటు వంటి ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, విద్య రంగంలో మార్పు కోసం శాస్త్రీయ విద్యా విధానం కోసం, ఈ దేశం కోసం ప్రాణాలర్పించినటు వంటి విప్లవీరుల యొక్క జీవిత చరిత్రను పాఠ్యాంశంలో చేర్పించాలని, వారి యొక్క విగ్రహాలు ఈ దేశంలో ప్రతిష్టించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ స్కూల్ ప్రిన్సిపల్ రఘు, ఏఐఎస్ఎఫ్ నాయకులు జాను,రాము, చక్రి, మహేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : పట్టణంలో ఉన్న ప్రైవేట్ జూనియర్ కళాశాలలు ఫీజుల పేరుతో విద్యార్థులు వేధింపులు గురి చేస్తున్నారని, అలాంటి కళాశాలల గుర్తింపు రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆర్ ఐ లక్ష్మన్నకు వినతి పత్రం అంద చేసినట్లు ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి నరసింహులు, కళాశాలల అధ్యక్షుడు దస్తగిరి, తెలిపారు.గురువారం పాత్రికేయులతో మాట్లాడుతూ పట్టణంలో ఉన్న ప్రైవేట్ జూనియర్ కళాశాలలో ఫీజుల పేరుతో వేధింపులకు గురి చేయడం సరికాదని, పరీక్ష ఫీజు చెల్లించాలంటే మొత్తం కళాశాల ఫీజు చెల్లిస్తేనే, అప్పుడు పరీక్ష ఫీజులు కట్టించుకుంటామని ఈ విధంగా షరతులు పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికే ప్రభుత్వం విద్యార్థి దీవెన చెల్లించకుండా ఓపక్క విద్యార్థులు తల్లి దండ్రులు ప్రభుత్వం వేధిస్తుంటే మరోపక్క ఫీజుల పేరుతో ప్రైవేట్ కళాశాల యజమానులు వేధింపులు గురిచేయడం చాలా బాధాకరమన్నారు. తక్షణమే విద్యాశాఖ అధికారులు స్పందించి ఎమ్మిగనూరు పట్టణంలో ఉన్న ప్రైవేట్ జూనియర్ కళాశాలపై సమగ్ర విచారణ జరిపించి ఆ కళాశాల గుర్తింపు రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో దశలవారీగా పోరాటాలు చేపడుతామని వారు హెచ్చరించారు. ఏఐఎస్ఎఫ్‌నాయకులుమల్లి,రవి,సురేష్,రఘు,వీరేశ్‌తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ నిర్మాణం చేపట్టకూడదు

విశాలాంధ్ర - దేవన కొండ : పాఠశాల స్థలంలో సచివాలయ నిర్మాణం చేపట్ట కూడదని జాయింట్ కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి అన్నారు.మండల పరిధిలోని పొట్లపాడు గ్రామంలో పాఠశాల స్థలంలో సచివాలయ నిర్మాణం చేపడుతుండటంతో గతంలో గ్రామస్తులు ఆరోపణలతో నిర్మాణం మధ్యలో నిలిపివేశారు. గురువారం జెసి, డిఈఓ రంగారెడ్డితో కలసి పాఠశాల స్థలాన్ని పరిశిలించారు. పాఠశాల స్థలంలో ప్రభుత్వ నిర్మాణాలు చేపట్టకూడదని వారు తెలిపారు. వీరి వెంట పత్తికొండ ఆర్డీఓ మోహన్‌దాస్ ఉన్నారు.

మానసిక వికలాంగుల వార్డు పరిశీలన

విశాలాంధ్ర - కర్నూలు లీగల్ : జాతీయ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్. శ్రీనివాస రావు ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సి.హెచ్.వెంకట నాగ శ్రీనివాస రావు గురువారం దిశ ఒన్ స్టాప్ కేంద్రం, మహిళా ప్రాంగణం, మానసిక వికలాంగుల వార్డును కర్నూలును తనిఖీ చేశారు. కార్యాలయాలకు సంబందించిన రిజిస్టర్‌లను పరిశీలించి అక్కడ ఉన్న ప్రజలకు, మహిళలకు, అవగాహన సదస్సులను నిర్వహించారు. ఈ సదస్సులో కార్యదర్శి సి.హెచ్.వెంకట నాగ శ్రీనివాసరావు మహిళలకు, పిల్లలకు మరియు మానసిక వికలాంగులకు లీగల్ సర్వీసెస్ ఆక్ట్ 1987 ద్వారా ఉచిత న్యాయ సహాయంను పొందుటకు అర్హులని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మేనేజరు, సిబ్బంది తదితరులు పాల్గొనారు.

సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాలి

విశాలాంధ్ర - కోసిగి : రాష్ట్రంలో సైకో జగన్మోహన్ రెడ్డి పాలన పోయి , సైకిల్ పాలన రావాలని టీడీపీరాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని గౌడగల్లు గ్రామంలో రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని, అభివృద్ధి జరగని ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని , వైసిపి ప్రభుత్వం జనాలను మోసం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరూ టిడిపి పార్టీకి అండగా ఉండి, తెలుగుదేశం పార్టీని గెలిపించాలన్నారు.మండల కన్వీనర్ జ్ఞానేశ్, నాడిగేని. అయ్యన్న, నాడిగేని. రంగన్న, కొండగేని వీరారెడ్డి, మహాదేవ, ముస్లిం మైనారిటీ నాయకులు హుస్సేన్, గౌస్, ఖలందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పల్లెపాడు సర్పంచ్ రాజేంద్ర నాయుడు, సొట్టయ్య, శివన్న, వెంకట్ రెడ్డి, గాలేం.వీరేష్, వీరారెడ్డి పాల్గొన్నారు.

సృజనాత్మకతను పెంపొందించే విధంగా విద్య

విశాలాంధ్ర - కోడుమూరు : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అంగన్వాడి సెంటర్లలో సృజ నాత్మకతను పెంపొందించే విధంగా చిన్నపిల్లలకు విద్య ను అందిస్తోందని సూపర్వై జర్ రాజమ్మ అన్నారు. గురువారం పట్టణంలోని స్థానిక అంగన్వాడి సెంటర్-3లో ఎర్లీ కేర్ చైల్డ్ ఎడ్యుకేషన్ (ఈసిసిఈ)కార్యక్రమంపై 1వ సెక్టార్ అంగన్వాడి సూపర్వైజర్ రాజమ్మ చిన్నపిల్లలకు,వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. రాజమ్మ మాట్లాడుతూ అంగన్వాడీ సెంటర్లలో ఆటవస్తువులు, బొమ్మలు, పుస్తకాలు తదితర మౌలిక సదుపాయాలతో చిన్న పిల్లలకు విద్యను అందిస్తోందని చెప్పారు. చిన్న పిల్లల్లో ఐక్యూ పెరిగే విధంగా అంగన్వాడి సెంటర్లు దోహద పడుతున్నాయన్నారు. చిన్నపిల్లలకి అందిస్తున్న విద్య,పౌష్టికాహారం పట్ల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నార న్నారు. అంగన్వాడీ కార్యకర్త రజియా,ఆయారంగమ్మ,విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఓఆర్ కేసును పక్కదోవ పట్టించిన వీఆర్వోను సస్పెండ్ చేయాలి

విశాలాంధ్ర- పెద్దకడబూరు : ఆర్ఓఆర్ కేసును పక్కదోవ పట్టించిన వీఆర్వో తిప్పన్నను సస్పెండ్ చేయాలంటూ గురువారం మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ ఆధ్వర్యం లో ధర్నా నిర్వహిం చారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్య దర్శి వీరేష్, రైతు సంఘం తాలూకా కార్యదర్శి ఆంజనేయ మాట్లాడుతూ మండల పరిధిలోని కల్లుకుంట గ్రామంలో 177/1, 174/1, 177/3ఎ, 177/3బి సర్వేనెంబర్లు గల భూమి ప్రభుత్వ భూమి అన్నారు. ఈ భూములను భూమి లేని నిరుపేదలు సాగు చేస్తున్నారని తెలిపారు. ఈ భూములను పెత్తందారులు నిరుపేదలను భయాందోళనకు గురిచేసి దౌర్జన్యంగా లాక్కోవడానికి చూస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై సీపీఐ ఉద్యమాలు చేపట్టి భూములను నిరుపేదలకు ఇవ్వాలని దశలవారీగా ఉద్యమాలు చేపట్టడంతో ఇప్పుడు కేసు ఆర్ ఓ ఆర్ కేసుగా నడుస్తుందని తెలిపారు. ఈ భూములను ఇప్పటివరకు రీసర్వే కూడా చేయలేదని, కానీ కల్లుకుంట గ్రామానికి చెందిన వీఆర్వో తిప్పన్న పెత్తందారులతో లంచాలకు కక్కుర్తి పడి ఆర్ ఓ ఆర్ కేసు నడుస్తున్నా పాసుపుస్తకాలు చేయిం చారని విమర్శించారు. సర్వే చేయించకుండ పాసుపుస్తకాలు ఇవ్వడం ఏంటని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తహశీల్దార్ ను, వీఆర్వో తిప్పన్నను సస్పెండ్ చేసేంతవరకు సీపీఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఏఐవైఎఫ్ నాయకులు జాఫర్ పటేల్, నాయకులు ఇర్ఫాన్ పటేల్, తిక్కన్న, డోలు హనుమంతు, గిడ్డయ్య, ఆంజనేయ, నాగరాజు, కుమ్మరి చంద్ర, గోపాల్, వీరాంజినేయులు పాల్గొన్నారు.

శ్రీ మఠంలో ప్రభుత్వ కార్యదర్శి ప్రద్యుమ్నా

విశాలాంధ్ర - మంత్రాలయం : శ్రీ రాఘవేంద్ర స్వామిని దర్శించుకునేందుకు రోడ్లు మరియు భవనముల శాఖ ప్రభుత్వ కార్యదర్శి ప్రద్యుమ్నా గురువారం మంత్రాలయం వచ్చారు. ఈయన ముందుగా గ్రామదేవత మాంచాలమ్మను దర్శించుకుని తదనంతరం శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావ నాన్ని దర్శించుకున్నారు. రాఘవేంద్ర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం శ్రీ మఠం పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థ స్వామి వారు శేష వస్త్రం కప్పి ఫల మంత్రాక్షితలు ఆశీర్వాదించారు. ఆయన నాగలదిన్నె రహదారి లోని వంతెనను పరిశీలిం చారు. రాఘవేంద్ర సర్కిల్ నుంచి నాగలదిన్నె రహదారిలోని చివరి వరకు (దాదాపు 1 కి. మీ) డ్రైనేజీ పనులు మంజూరు చేయాలని అదే విధంగా రాఘవేంద్ర పురంలో పలు కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు, రామచంద్ర నగర్ అండర్ డ్రైనేజీ, సీసీ రోడ్లు కావాలని సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య కోరిన వెంటనే ఎస్ ఈ నాగరాజు పనులు మంజూరు చేయాలని ఆదేశించారు. అక్కడి నుంచి పంచాయతీ కార్యాలయం చేరుకోగానే ఈవో నాగరాజు బొకే అందజేసి కలిశారు. అనంతరం సచివాలయ సిబ్బంది తో మాట్లాడారు, ఎమ్మిగనూరు జాతీయ రహదారి ని పరిశీలించి అబౌడీ హెూటల్‌లో జరిగే సమావేశానికి హాజరయ్యారు.

ఆదాయాభివృద్ధి పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర - నందవరం : గ్రామాల్లో పొదుపు మహిళలుఆదాయాభివృద్ధి పెంపొందించుకొవాలని ఎంపీపీ లక్ష్మిదేవమ్మ.అన్నారు. గురువారం మండల పరిదిలోని ముగ తి గ్రామంలో ముగతి సర్పంచ్ విరూపాక్షి రెడ్డి, ఏపీఎం వీరన్న అధ్వర్యంలో పొదుపు సంఘాల మహిళలకు ఎంపీపీ లక్ష్మి దేవమ్మ చేతుల మీదుగా పెరటికోళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. పెరటికోళ్ల ను పొదుపు మహిళలకు మానవభివృద్ధి కార్యక్రమంలో భాగంగా పౌష్టికాహారం మరియు ఆదాయాభివృద్ధి పెంపొందించుకొనుటకు పెరటికోళ్లను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. 100 యూనిట్లు పెరటికోళ్ళని అందజేశారు. ఈకార్యక్రమంలో మండలసమాఖ్య అధ్యక్షురాలు సునీత, సీసీలు, విఒఏలు, పొదుపు సంఘం సభ్యులు, పాల్గొన్నారు.

2023 కింద తుది ఓటర్ల జాబితాను విడుదల

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు స్పెషల్ సమ్మరీ రివిజన్-2023 కింద తుది ఓటర్ల జాబితాను జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు విడుదల చేశారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో స్పెషల్ సమ్మరీ రివిజన్ అంశంపై పాత్రికేయులతో జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఓటర్ల జాబితా సవరణ కొరకు స్పెషల్ సమ్మరీ రివిజన్ నిర్వహిస్తూనే ఉంటాం, అదే విధంగా ఈ సంవత్సరం కూడ ప్రతి ఏడాది లాగే అక్టోబర్ 1వ తేదీన మొదలు పెట్టి జనవరి 4వ తేదీన పూర్తి చేసి ఈరోజు అనగా జనవరి 5వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రచురించడం జరిగిందని పేర్కొన్నారు.ఈ ఏడాది స్పెషల్ సమ్మరీ రివిజన్‌కి సంబంధించి భారత ఎన్నికల సంఘం నుండి వచ్చిన తుది జాబితాను ప్రతి యొక్క నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాల్లో, తహశీల్దార్ కార్యాలయలలో ప్రజలకు అందుబాటులో ఉంచడం జరుగుతుందని అన్నారు. ఈ స్పెషల్ సమ్మరీ రివిజన్ లో కొత్తగా 48,416 మంది ఓటర్లుగా నమోదు చేయడం జరిగిందని 92,439 మందిని తొలగించడం జరిగిందని తెలియచేశారు. తొలగించడం అంటే ఒకే వ్యక్తికి రెండు నియోజకర్గాలో ఉండడం గాని లేదా రెండు పోలింగ్ కేంద్రాల్లో ఉండడం గాని, చనిపోయిన వ్యక్తులను శాశ్వత వలసలో వెళ్ళిన వారిని గ్రౌండ్ లెవెల్లో పరిశీలించి తొలగించడం జరిగిందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. నవంబర్ 9 నుండి జనవరి 4 వరకు నిర్వహించిన ముసాయిదా ఓటర్ల జాబితాకు గాను 28,579 మంది ఓటర్లుగా నమోదు చేయడం జరిగిందని అలాగే 365 మందిని తిరస్కరించడం జరిగిందని తెలియచేశారు. కర్నూలు జిల్లా తుది ఓటర్ల జాబితాకి సంబంధించి 2184 పోలింగ్ కేంద్రాలలో 19,40,628 మంది ఓటర్లు ఉన్నారని అందులో 9,65,685 మంది పురుషులు కాగా 9,74,649 మంది మహిళలు ఉన్నారని మరియు ఇతరులు 294 మంది ఉన్నారని జిల్లా కలెక్టర్ తెలియచేశారు. కర్నూలు నియోజకవర్గంలో 258 పోలింగ్ కేంద్రాలలో 2,67,239 మంది ఓటర్లు,పాణ్యం నియోజకవర్గంలో 339 పోలింగ్ కేంద్రాలలో 3,03,900 మంది ఓటర్లు,పత్తికొండ 255 పోలింగ్ కేంద్రాలలో 2,17,180 మంది ఓటర్లు, కోడుమూరు 275 పోలింగ్ కేంద్రాలలో 2,25,850 మంది ఓటర్లు,ఎమ్మిగనూరు 271 పోలింగ్ కేంద్రాలలో 2,34,981 మంది ఓటర్లు, మంత్రాలయము 236పోలింగ్ కేంద్రాలలో 1,96,831 మంది ఓటర్లు,ఆదోని 256 పోలింగ్ కేంద్రాలలో 2,47,170మంది ఓటర్లు,ఆలూరు 294 పోలింగ్ కేంద్రాలలో 2,47,477 మంది ఓటర్లు ఉన్నారని జిల్లా కలెక్టర్ వివరించారు. సర్వీస్ ఓటర్ల తుది జాబితా ప్రకారం పురుషులు 1578 కాగా స్త్రీలు 27 మంది సర్వీస్ ఓటర్లుగా నమోదు చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. గతంలో స్పెషల్ సమ్మరీ రివిజన్ ఏడాదికి ఒక్కసారి జరిగేది అని కానీ ఇప్పుడు ఎలక్షన్ కమీషన్ ఇండియా వారు ప్రతి ఆరు నెలలకు ఒక్కసారిస్పెషల్ సమ్మరీ రివిజన్ నిర్వహిం చేలా అవకాశం కల్పించిందని తెలియ చేశారు. ఓటర్‌గా నమోదు చేసుకోవడానికిరద్దు చేయించుకోవ డానికి గాని మీకు అందుబాటులో ఉన్న ఏఈఆర్ఓలు లేదా బిఎల్ఓ లకు దరఖాస్తులు ఇవ్వచ్చు అని జిల్లా కలెక్టర్ తెలియచేశారు. ఓటర్ మరియు ఆధార్ అనుసంధానం ప్రక్రియ కూడ 63శాతం పూర్తి అయింది అని అర్బన్ ప్రాంతాల్లో 40శాతం జరిగిందని ఆ యొక్క ప్రక్రియ కూడ త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

8న కార్యవర్గ సమావేశం

విశాలాంధ్ర - కర్నూల్ సిటీ : రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య కార్యవర్గ సమావేశం ఈనెల 8న కాకినాడ లోని శ్రీ బాల త్రిపుర సుందరి ఆలయంలో జరుగుతుందని, ఈ సమావేశానికి ఆయా జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు రాష్ట్ర ఉపాధ్యక్షులు సకాలంలో హాజరుకావాలని రాష్ట్ర బ్రాహ్మణ అన్యాక్రాంత ఆస్తుల పరిరక్షణ కమిటీ చైర్మన్ సముద్రాల హనుమంతరావు కోరారు. గురువారం నగరంలోని బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య కార్యాలయం లో ఆయన విలేకరులతో మాట్లాడారు. సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు జ్వాలాపురం శ్రీకాంత్,రాష్ట్ర కార్యదర్శి ఎనమండ్రా సాయి సురేష్, రాష్ట్ర కోశాధికారి పురుషోత్తమ శర్మ, రాష్ట్ర అర్చక పురోహిత విభాగం వెల్లాల మధుసూదన శర్మ, మహిళ విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు నిట్టల శైలజ, రాష్ట్ర యువత అయ్యప్పలు హాజరవుతారని తెలిపారు.

కేంద్ర బృందం పర్యటన

విశాలాంధ్ర - కర్నూలు లీగల్ : కల్లూరు మండల పరిధిలోని తడకనపల్లె, చిన్నటేకూరు తదితర గ్రామాల్లో కేంద్ర బృందం గురువారం పర్యటించారు. కేంద్ర బృందం ప్రొఫెసర్ అశోక్ దేశాయ్ ,కౌన్సిల్ ఆఫ్ సోషల్ డెవలప్మెంట్ న్యూఢిల్లీ మరియు ప్రొఫెసర్ సోనాలిడి దేశాయి, తడకనపల్లె అనిమల్ హాస్టల్ పర్యటించి అక్కడ ఉన్నటువంటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనిమల్ హాస్టల్లో చూసి ఆమె ఆశ్చర్యపోయారు .ఇలాంటి ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. చిన్నటేకూరు సచివాలయం మరియు మేనేజ్మెంట్ షెడ్డు కింద నాడు నేడు పనులను అడిగి తెలుసుకున్నారు.జిల్లా పరిషత్ ఉన్నత హైస్కూల్లో విజిట్ చేయడం జరిగింది.కేంద్ర బృందం పర్యటన లో పాణ్యం శాసనసభలు కాటసాని రాంభూపాల్ రెడ్డి, ప్రాజెక్ట్ డైరెక్టర్ అమర్నాథ్ రెడ్డి, డిఆర్‌డిఎపిడి, వెంకటసుబ్బయ్య, జెడ్పిటిసి సిఓ, డిపిఓ నాగరాజ్ నాయుడు, ఎండిఓ రమణమూర్తి సచివాల సిబ్బంది, ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

అవ్వ,తాతలకు బాసటగా సీఎం

విశాలాంధ్ర - పెద్దకడబూరు : అవ్వా తాతలకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బాసటగా నిలిచారని మంత్రా లయం ఎమ్మెల్యే వై బాల నాగిరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రమ్మైన పెద్దకడ బూరులోని మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీపీ శ్రీవిద్య అధ్యక్షతన, ఎంపీడీఓ వెంకట రమణప్ప ఆధ్వర్యంలో వైఎస్సార్ నూతన పింఛన్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి, వైసీపీ రాష్ట్ర యువనాయకులు ప్రదీప్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా ముస్లింల షాదీఖానాకు భూమి పూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన భహిరంగ సభలో వారు మాట్లాడుతూ మండలానికి కొత్తగా 205 పింఛన్లు మంజూరు అయినట్లు తెలిపారు. జెడ్పీటీసీ సభ్యులు రాజేశ్వరి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పురు షోత్తం రెడ్డి, మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్ర శేఖర రెడ్డి, వైస్ ఎంపీపీ పరమేష్, గ్రామ సర్పంచ్ రామాంజనేయులు, ఉప సర్పంచ్ విజయే ంద్ర రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు షేర్‌ఖాన్, నాయకులు రవిచంద్రా రెడ్డి, గుడిసె శివన్న, శివరా మరెడ్డి, జాము మూకన్న,పూజారి ఈరన్న, రవీంద్ర, తిక్కన్న, ముక్కరన్న, అర్లప్ప, ప్రధానోపా ధ్యాయులు రామ్మూర్తి, విద్యాకమిటి చైర్మన్ అనిల్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగుడి దళితులకు న్యాయం చేయండి

విశాలాంధ్ర - కృష్ణగిరి : మండల పరిధిలోని చుంచు ఎర్రగుడి గ్రామానికి చెందిన దళితులకు భూమిని ఆన్లైన్ చేసి న్యాయం చేయాలని తాసిల్దార్ పురుషోత్తమును గ్రామస్తులు పుల్లయ్య, సుంకన్న,అయ్యన్న, మద్దయ్య, బొట్టే వెంకటేష్, శ్రీనివాసులు ,వెంకటేశ్వర్లు ,నాగన్న,సుంకన్న, మాదన్న తదితరులు గురువారం ఫిర్యాదు చేశారు. వారు పాత్రికేయులతో మాట్లాడుతూ 2012 సంవత్సరంలో ఇంటి స్థలాల నిమిత్తమై ఎస్సీ కాలనీకి సమీపంలో ఉన్న సర్వేనెంబర్ 366 /2 చాకలి లక్ష్మమ్మ మరియు వారి కుమారుల దగ్గర నుండి 90 సెంట్లు భూమిని 86 వేల రూపాయలకు కొనుగోలు చేశామన్నారు. అదే ఏడాదిలో చాకలి లక్ష్మమ్మ మరియు వారి కుమారులు దాన సెటిల్మెంట్ కింద 2 ఎకరాలు రాసిస్తామని చెప్పి గ్రామ సమీపంలో ఉన్న సర్వే నంబర్ 366/1, 2 ఎకరాల భూమిని దాన సెటిల్మెంట్ కింద దళితులకు అగ్రిమెంట్ రాసిచ్చారన్నారు. ఆనాటి నుంచి నేటి వరకు ఆ భూమిని మా స్వాధీనంలో ఉందని వారు పేర్కొన్నారు .కొంతమంది వ్యక్తులు ఇది మా భూమి అని స్పందనలో ఫిర్యాదు చేశారని వారు తెలిపారు. మాకు చెందవలసిన భూమిని ఆన్లైన్ చేసి మాకు న్యాయం చేయాలని వారు కోరారు. మాకు న్యాయం జరగకపోతే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని వారు హెచ్చరించారు.

ఏఐఎస్ఎఫ్ 2023 క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - హొళగుంద : 2023 ఏఐఎస్ఎఫ్ క్యాలెండర్‌ను ఎస్సై అబ్దుల్ జహీర్, పభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డేవిడ్‌లు ఆవిష్కరించారు. గురువారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నంత స్థాయికి ఎదగాలని అదేవిధంగా ఎటువంటి చెడు అలవాట్లు దూరంగా ఉండాలన్నారు.. విద్యారంగంలో మీకు ఏ సమస్య వచ్చినా కూడా మీకు ఎప్పుడు ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం అండగా ఉండి మీ సమస్యలు పరిష్కరించడంలో ముందుండి పోరాడుతుందన్నారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యుడు శ్రీరంగ ,ఎల్లార్తి అర్జున్ పెద్దహ్యాట వీరేష్ వెంకటేష్, ఏఐఎస్ఎఫ్ మండలసహాయ కార్యదర్శులు భీమేష్ రాజు,ఏఐఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు హనుమంతు, రాజేష్, సాయికుమార్,కళాశాల కంప్యూటర్ ఆపరేటర్ వుల్లయ్య, ఏఐఎస్ఎఫ్ నాయకులు సింహాద్రి, మంజు, మల్లికార్జున, విద్యార్థులు పాల్గొన్నారు.

పథకాలను ప్రజలకు చేరువచేసిన జగన్

విశాలాంధ్ర - దేవనకొండ : సంక్షేమ పథకాలను ప్రజల చెంతకు చేరేలా చేసింది జగన్ ప్రభుత్వ మేనని రాష్ట్రకార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయ రాం అన్నారు. గురువారం మండల పరిధిలోని పొట్ల పాడు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు.సంక్షేమ పథకాలలో ఏలాంటి అవినీతి తావు లేకుండా లబ్ధిదారులకు అందుతుందన్నారు. నిజమైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందన్నారు. గుమ్మనూరు సోదరులు నారాయణ స్వామి, శ్రీనివాసులు,సర్పంచు సోమశేకర్‌రెడ్డి, లుముంబా, చంద్రన్న, రామచంద్ర,ఆనంద్,పాలకుర్తి ప్రతాప్,నాగరాజు,జెడ్పీటీసీ సభ్యులు రామకృష్ణ,ఎమ్పీడిఓ గౌరి దేవి,ఈఓపిఆర్‌డి సుర్యనారాయణ,ఎపిఎం రమేష్ ,ఎపిఓ కృష్ణమూర్తి, సచివాలయ సిబ్బంది,వాలంటరీలు, పాల్గొన్నారు.

జీవో నెంబర్ 1ని రద్దు చేయాలి

విశాలాంధ్ర - దేవనకొండ రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన చీకటి జీవో నెంబర్ 1ని తక్షణమే రద్దు చేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గసభ్యులు బి.వీరాశేఖర్, సీపీఐ మండల కార్యదర్శి ఎమ్.నరసరావులు డిమాండ్ చేశారు.గురువారం వామపక్ష పార్టీల రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా దేవనకొండలో స్థానిక హమాలి వర్కర్స్ కార్యాలయం నుండి చీకటి జీవో ప్రకార్డులను ప్రదర్శిస్తూ, స్థానిక బస్టాండ్ నందు అంబేద్కర్ విగ్రహం దగ్గర ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులను కాలరాసే విధంగా, ప్రశ్నించే గొంతుకలను అణచివేసేందుకు, ఏపీలో ర్యాలీలు, రోడ్డు షోలు, సభలు, సమావేశాలు జరపకూడదంటూ రాష్ట్ర ప్రభుత్వం అర్ధరాత్రి చీకటి జీవో1ను విడుదల చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. మండల కార్యవర్గ సభ్యులు ప్రసాద్, సీపీఎం పట్టణ కార్య దర్శి యూసుఫ్, సిఐటీయు మండల కార్యదర్శి అశోక్, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు మనోజ్, ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు మధు, భాస్కర్,వామపక్ష పార్టీల నాయకులు సుల్తాన్, రామాంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

జైనుల మనోభావాలు దెబ్బతీస్తున్న ఝార్కండ్ ప్రభుత్వం

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : దేశంలో ప్రతిష్టిగాంచిన పుణ్యక్షేత్రాలలో ఒకటైన ఝర్కండ్ రాష్ట్రంలో సిమ్మై శిఖర్జీ పుణ్యక్షేత్రాన్ని ఝార?ండ్ ప్రభుత్వం టూరిస్ట్ కేంద్రంగా మారుస్తామనడాన్ని పూర్తిస్థాయిలో వ్యతిరేకిస్తు ఆదోని మాజీ ఎమ్మెల్యే,జైను మత సంఘం నాయకులు ప్రకాష్ జైన్ ఆధ్వర్యంలో గురువారం జైన్ మందిర్ నుంచి ర్యాలీగా వెళ్ళి సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టి సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రకాష్ జైన్ మాట్లాడుతూ సిమ్మై శిఖర్జీ దేవాలయం దట్టమైన అడవుల్లో కొండల్లో వెలిసిందని, 20 మంది జైనులు శిఖరం మీద మోక్షం పొందాలని గుర్తు చేశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శోభ,దీవక్ రాథోడ్,ప్రేమ కుమార్,మణిధర్ గాంధీ, చేతన్ డొక,సురేష్ కుమార్ తదితరులున్నారు.

డిఎన్టీ హాస్టల్‌ను పునఃప్రారంభించాలి

విశాలాంధ్ర - దేవనకొండ రూరల్ : మండల కేంద్రమైన దేవనకొండ నందు గత కొన్నేళ్లుగా హాస్టల్ వసతి లేక విద్యార్థులు గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చి చదువుకునే ఆసక్తి కనబరచడం లేదని తక్షణమే మండల కేంద్రంలో విద్యార్థులకు అనుగుణంగా హాస్టల్ వసతి కల్పించాలని వామపక్ష పార్టీల నాయకులు సిపిఐ, సిపిఎం నేతలు జిల్లా విద్యాశాఖ అధికారిని కోరారు. గురువారం మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ హైస్కూల్ నందు తనిఖీ నిమిత్తం వచ్చిన జిల్లా విద్యాశాఖ అధికారి రంగారెడ్డికి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని వామపక్ష, విద్యార్థి సంఘాల నేతలు అందించారు. వామపక్ష పార్టీల నాయకులు అశోక్, యూసుఫ్,భాస్కర్,మధుబాబు, రామంజి తదితరులు పాల్గొన్నారు.